క్లుప్తంగా

నేటినుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు

భువనగిరిటౌన్‌ : అంగన్‌వాడీ కేంద్రాలకు శనివారం నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు ఎనిమిది రోజుల పాటు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించింది. సెలవుల్లో లబ్ధిదారులకు టేక్ హోమ్ పద్ధతిలో ఇంటికి వెళ్లి సరుకులు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి ఆయా ప్రాజెక్ట్‌ల సీడీపీఓల ద్వారా అంగన్‌వాడీ టీచర్లుకు ఉత్తర్వులు జారీ చేశారు.

సంతానలక్ష్మికి సహస్ర కుంకుమార్చన సేవ



సహస్ర కుంకుమార్చన నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి: పట్టణ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంలో గల వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం దేవీ శరన్నరాత్రోత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారిని సంతాన లక్ష్మిగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో సుప్రభాతసేవ, తోమాల సేవ, సహస్రనామార్చన, నిత్య కల్యాణ మహోత్సవం జరిపించారు. సాయంత్రం తిరువీధి ఉత్సవ సేవ నిర్వహించారు.

సినీ నటుడు బాలకృష్ణ దిష్టిబొమ్మ దహనం



బాలకృష్ణ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట : ఏపీ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యుడు వట్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో బాలకృష్ణ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, రమేష్, వెంకటేష్‌గౌడ్, సతీష్ భట్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్‌ : రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం భువనగిరి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, అబ్దులపురం వెంకటేష్, కొండపురం యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీనగర్‌లో పట్టణ సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాలపై అవగాహన అవగాహన కల్పించారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట పలువురు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వైద్యశిబిరం పరిశీలన

బీబీనగర్ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వస్థ్ నారీ.. స శక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరాన్ని డీఎంహెచ్‌ఓ మనోహర్ పరిశీలించారు. ఆయన వెంట వైద్యులు సాయి శోభ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు బానిస కావొద్దు

అడ్డగూడూరు : మద్యం, డ్రగ్స్‌కు బానిస కావొద్దని సూర్యాపేట జిల్లా మద్దిరాల గోరంట్ల జెడ్పీ హెచ్ఎస్ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. గంజాయి, మద్యం, డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యమే ముద్దు అంటూ ఆయన చేపట్టిన జన చైతన్య బైక్ యాత్ర శుక్రవారం అడ్డగూడూరు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్ రెడ్డి యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ గంజాయి , డ్ర గ్స్, మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

భువనగిరి : మండలంలోని వడాయిగూడెం గ్రామ పరిధిలో గల సురేంద్ర పురిలో శుక్రవారం కుందా సురేంద్ర వర్ధంతిని నిర్వహించారు. కుందా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలలకు చెందిన సుమారు 600మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేంద్రపురి ఎండీ కుందా ప్రతిభ, ప్రతాప్, కుందా హైమావతి,ప్రతిక్ భూషన్, మేనేజర్ రమేష్, నర్సింహ రావు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



వలిగొండ : ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



చౌటుప్పల్ : ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

వలిగొండ : చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని ఆమె ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం శివాజీ యువజన సంగం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా మాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని టేకులసోమారంలో దివీస్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన రెండు వాటర్ ప్లాంట్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసుబా శ్రీనివాస్ రావు, వాకిటి పద్మా అనంతరెడ్డి, సత్యనారాయణ, చిట్టెడి జనార్దన్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, గూడూరు శివాశాంత్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, చేగూరి బిక్షపతి, మల్లేశం, గుర్రం లక్మా రెడ్డి, కందాల రామకృష్ణా రెడ్డి, బాతరాజు ఉమా బాల్ నర్సింహ, పలుసం సతీష్, బత్తిని సహదేవ, మైసోల్ల లక్ష్మీనర్సు, యాదయ్య, ప్రవీణ్, మత్స్యగిరి, నరేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ : చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి తీసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి పోరాడినవారే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో కష్టపడి పని చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ నేటి ప్రజాపోరాటాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మొగ్గ అనిల్‌కుమార్, దైదా మోహన్‌రెడ్డి, ఎం.దయాకర్‌చారి, అంతటి బాలరాజు, రావుల స్వామి, కొండూరు వెంకన్న, కేతరాజు అచ్చయ్య, శామకూర యాదయ్య, రావుల అంజయ్య, రాజయ్య, కేతరాజు గోపాల్, రాజు, శేఖర్, రాందాసు, నర్సింహ, బాతరాజు సాయిలు, సత్యం, యాదగిరి పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయాలు సాధించాలి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లగురుకుల రఘుబాబు అధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, పొత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, బాలరాజ్, మజర్, దర్గాయి హరి ప్రసాద్, లాయిఖ్ అహ్మద్ ఉన్నారు.

నేటి తరానికి ఆదర్శప్రాయురాలు ఐలమ్మ

యాదగిరిగుట్ట రూరల్: చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శప్రాయురాలు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాసాయిపేట గ్రామంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నాయకులు సురేష్ రెడ్డి, రాజయ్య, నర్సింగరావు, బాలసిద్దుల, అశోక్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొలనుపాకలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మా మిడాల బాలమల్లేష్, నర్సింహులు, సోమయ్య, బాబు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఎంపీడీఓ, తహసీల్దార్, రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి. లావణ్య, ఎంపీడీఓ జె. రాములు నాయక్, రజక సంఘం నాయకులు వెలిమినేటి మురళీకృష్ణ, వెల్మకన్నె సత్యనారాయణ, ప్రశాంత్, ఎలిమినేటి నాగేష్, ఎలిమినేటి నర్సింహ పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేటలో వివిధశాఖల అధికారులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ రాములు, డీటీ శైలజ, ఆర్ఐ శోభ, రాజేశ్వర్, ఎపీఓ వెంకన్న , ఆవనగంటి స్వామి, కొండూరు శంకర్, లింగయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని గంధమల్ల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విగ్రహ దాతలు నమిలే శ్రీలత,నర్సింహులు, జూపల్లి నగేష్, భీమారం కనకయ్య, జూపల్లి తిరుపతి పాల్గొన్నారు.

రాజాపేట : చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ అనిత, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ దినకర్, పంచాయతీ కార్యదర్శులు, రజక సంఘం నాయకులు సట్టు తిరుమలేష్, గాడిపల్లి శ్రవణ్,



యాదగిరిగుట్ట రూరల్: ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ప్రభుత్వ విప్ సునీత

జశ్వంత్, పల్లె సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు ఐతరాజు భిక్షపతి, చేరాల నర్సింహ, చింతల శ్రీశైలం, చేరాల ప్రకాశ్, చేరాల లింగయ్య, గోరుకంటి రవీందర్, చేరాల లింగస్వామి, లింగాల మధు, అంజయ్య, సుశీల, నల్లగంటి ప్రకాశ్, వెంకటేశ్, యాదగిరి, బాలరాజు, గణేశ్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో రజక సంఘం అధ్యక్షుడు దోసపాటి రవి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి అంజయ్య, కృష్ణ, లింగాల నర్సింహ, లింగాల మధు, నర్సింహ, పద్మయ్య, బాలయ్య, రాజశేఖర్, భాను పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం చౌరస్తా ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్, నిలిగొండ మత్స్యగిరి, మర్రి కమల్‌నాథ్, స్వామి, నాగసాయి, బుంగ నవీన్, తొంట రవి, రమేష్ పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో..

మోత్కూరు రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కూసంపల్లి యాకయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి యాకయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, కార్యదర్శి కూసంపల్లి సోమనర్సయ్య, బొడ్డుపల్లి



తుర్కపల్లి : గంధమల్లలో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రజక సంఘం నాయకులు

మైసయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో తెలంగాణ చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంపీఓ శ్రీమాళిని, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ కుషంగల సత్యనారయణ, శ్రీకాంత్ గౌడ్, శ్రీకాంత్, భరత్, లింగయ్య, జంగయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సిర్పంగి స్వామీ, సలిగంజి వీరాస్వామి, మెరుగు వెంకటేశం, కాల్కూరి రాం చెంద్రమ్, ఎల్లంకి మహేష్, పోలేపాక యాదయ్య, సాల్వాద్రి రవీందర్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు: పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, మొరిగాడి వెంకటేష్‌గౌడ్,కొలుపుల హరినాథ్, జల్లి నర్సింహులు, సంతోష్ పాల్గొన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు వడ్డేమాన్ నరేందర్, ఆలేటి అజయ్, గణేష్ శ్రీకాంత్,గడసంతల మధుసూదన్,వడ్డేమాన్ బాలరాజ్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. బీజేపీ నాయకులు కామిటీకారి కృష్ణ, ఎలుగల వెంకటేష్, తునికి దశరథ, బందెల సుభాష్‌లు స్థానిక ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డీఎస్పీగా ఎంపికైన సబితా నాయక్



సబితా నాయక్

రాజాపేట, తుర్కపల్లి : బొమ్మలరామారం మండలంలోని పాండు నాయక్ తండాకు చెందిన ధారావత్ శాంతమ్మ, హరినాయక్‌లకు మార్తె సబితా నాయక్ గ్రూప్ –1 తుది ఫలితాల్లో డీఎస్పీ ఉద్యోగాన్ని సాధించింది. సబితా నాయక్‌కు తుర్కపల్లి మండలంలోని రామోజీ నాయక్ తండాకు చెందిన సంతోష్ నాయక్‌తో వివాహం కాగా.. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

భూదాన్‌పోచంపల్లి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన రూ.25లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు గొడిసె నాగభూషణ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్‌చారి, కార్యదర్శి పెరుమాండ్ల దానయ్య, ఉపాధ్యక్షుడు కాగు అంజయ్య, బైండ్ల దశరథ, మెట్టు రాంరెడ్డి, పృథ్విరెడ్డి, మంకయ్య, పెరుమాండ్ల రమేశ్, కంజర్ల అశోక్, కంజర్ల గణేశ్, పొట్ట పోశమ్మ, సుజాత, తొట్ల భరత్ పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి



ఆర్‌అండ్‌బీ కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహిస్తున్న నాయకులు

రామన్నపేట : ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతూ ఆర్‌అండ్ బీ కార్యాలయం వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. డీఈ సురేందర్ హామీతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్ నర్సింహాచారి, ఆనంద్, అండాలు, హనుమంత్, నాగేష్, విజయభాస్కర్, నరేందర్, ఉపేందర్, సోములు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



మోటకొండూర్: ఇందిరమ్మ లబ్ధిదారులకు యాట, పట్టు వస్త్రాలను అందిస్తున్న బీర్ల ఐలయ్య

మోటకొండూర్ : పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తేర్యాల, మోటకొండూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరై మాట్లాడారు. తేర్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం చేస్తున్న కంచర్ల లక్ష్మీసిద్దయ్యలకు, మోటకొండూర్‌లో బుగ్గ పులమ్మసత్తయ్యలకు యాట, పట్టు వస్త్రాలను అందించారు. అనంతరం మండల కేంద్రంలో నెలకొల్పిన దుర్గా మతాను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, కొంతం మోహన్‌రెడ్డి, భాస్కరుణి రఘునాథరాజు, తండ పాండురంగయ్య గౌడ్, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ శ్రీశైలం, లోడె మల్లేష్ గౌడ్, బోయిని ఝాన్సీ, బాల్ద సిద్దులు, భూమండ్ల అశోక్, జూకంటి మధు, కొమురయ్య, భూమండ్ల ఇస్తారి, మధు, సిద్దులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

తుర్కపల్లి : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న గోదాం నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరిసింహరెడ్డి, తహసీల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి, దనావత్ శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, ఎలుగల వెంకటేష్, శ్రీనివాస్, నిఖిల్ గౌడ్, పట్టునాయక్, ఐలయ్య, పడాల శ్రీనివాస్, చంద్రమౌళి, బాబు, మాదవిలత, రాజారాంనాయక్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుషిపాక బందయ్య అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని సందర్శించి మృత దేహాన్ని పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల నర్సిరెడ్డి, తండ సత్తయ్య, కేమిడి సైదులు, ఎరసానిపల్లి సందీప్, బుషిపాక రమేష్, బుషిపాక నరేష్, స్వామి పాల్గొన్నారు.

మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు ఆధ్వర్యంలో..

ఛతీష్‌గఢ్ రాష్ట్రానికి చెందిన శివాజీ, గాయత్రి దంపతులు మోత్కూరులోని ఆర్యవైశ్య భవన్‌లో ఉంటూ జీవనం గడుపుతున్నారు. ఇటీవల గాయత్రీ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రి ప్రసవించి బాబుకు జన్మనిచ్చింది. ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు సభ్యులు స్పందించి రూ.30 వేలు సేకరించి శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య రూ.11 వేలు అందజేశారు. కార్యక్రమంలో మోత్కూరు వాట్సాప్ గ్రూపు ప్రతినిధులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, కోమటి జనార్దన్, మొరిగాల శ్రీను, ఎం.డి.షాకీర్, ఎడ్ల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మిట్టపల్లి నగేష్, పల్లెర్ల వెంకన్న, గౌరు శ్రీను, దామెర సోమయ్య, బుక్క రమేష్, సోమ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవికి కుంకుమార్చన



భువనగిరి : కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు



భూదాన్‌పోచంపల్లి : శివారెడ్డిగూడెంలో దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మోత్కూరు : పోతాయిగడ్డలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న మహిళలు



బొమ్మలరామారం : పూజలు చేస్తున్న భక్తులు

పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

- డీఐఈఓ రమణి



ఆలేరు : మాట్లాడుతున్న డీఐఈఓ రమణి



భువనగిరి : మాట్లాడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి

ఆలేరు: పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిణి రమణి అన్నారు. శుక్రవారం ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే నిరంతర సాధన ఎంతో కీలకమన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థులు కళాశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో సమావేశాలు

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల గైర్హాజరు, క్రమ శిక్షణ, విద్యా పురోగతి,ప్రతిభ, సాంస్కృతి, క్రీడాకార్యక్రమాలు అభ్యసనపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి. సురేశ్‌రెడ్డి, అధ్యాపకులు తులసి, రాజేశ్వరీ, సంతోష్‌కుమార్, సాయివర్ధన్, వెంకట్‌రెడ్డి, స్వాతి, జ్యోతి, శివశంకర్, రేణుకాదేవి, వెంకటేశం, చందన, శ్రీదేవి, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభా జస్టిస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కడారి నర్సింహ్మారెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ లింగస్వామి, సీహెచ్.అంజయ్య, పరశురాములు, డి.మంజుల, బి.నర్సింహ, వై.నర్సిరెడ్డి, వై.శ్యామ్, బి.వెంకట్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సుజాత, భాగ్యలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులే తొలి గురువులు

రామన్నపేట : తల్లిదండ్రులే తొలి గురువులని రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జగదీష్ అన్నారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో వారు మాట్లాడారు. పిల్లలు చదువుకునేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు ప్రసూనాదేవి, పున్నారావు, మాలె వెంకట్‌రెడ్డి, మందడి వెంకట్‌రెడ్డి, కిరణ్, నర్సింహా రావు, అశోక్, శ్రీకాంత్, అశోక్‌రెడ్డి, ఉపేందర్‌రావు, జానయ్య, వెంకటేశ్వర్‌రావు, శ్రవన్, పరశురాములు పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బతుకమ్మ సంబరాలు



భువనగిరి : బతుకమ్మలను తీసుకుని వస్తున్న మహిళలు



చౌటుప్పల్: పూజలు చేస్తున్న తహసీల్దార్ వీరాభాయి

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. వేడుకలో సీనియర్ సివిల్ జడ్జి మా దవిలత పాల్గొని బతుకమ్మకు పూజలు చేశారు . అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సింగనబోయిన మల్లేశం, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో శుక్రవారం సాయంత్రం మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, మాజీ వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీటీసీలు రావుల శ్రీదేవి, బందారపు సుమలత, మాజీ సర్పంచులు పర్నె రజిత, మట్ట బాలమణి, అఖిల, పాటి సుధాకర్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ వీరాభాయి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్‌లు శ్రీనివాస్, లింగారెడ్డి, అధ్యాపకులు బాలకృష్ణ, రాజేష్, లింగస్వామి, నవ్య, రజిత, జ్యోతి, భాగ్యలక్ష్మి, ఎల్.జ్యోతి, ప్రత్యూష,రాజశేఖర్‌రెడ్డి,జంగారెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ స్వరాజ్యం , సూపర్‌వైజర్లు రమణ, ఉమారాణి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో..

బీబీనగర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మౌనిక, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వంశీకృష్ణ, రాకేష్ సింగ్ పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రిన్సిపాల్ సి.జగదీష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసూనాదేవి, అధ్యాపకులు నిర్మల, రాజేశ్వరి, కవిత, ఉమారాణి, కరుణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్: బతుకమ్మలతో పీహెచ్‌సీ సిబ్బంది



రాజాపేట : బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఐసీడీఎస్ సిబ్బంది



ఆత్మకూరు(ఎం): పీహెచ్‌సీ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రామన్నపేట : బతుకమ్మలతో జూనియర్ కళాశాల అధ్యాపకులు